www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 20 | డిసెంబర్ | 2024
పేజీలు 8

## కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుంది..



-శత సంవత్సర సభను జయప్రదం చేయండి
-సిపిఐ నేత బాగం హేమంతరావు

2లో

## తగ్గుతున్న ధరలు..
# ఆందోళనలో రైతులు..!

-ధాన్యం విక్రయానికి తప్పని కష్టాలు
-పడిపోతున్న మిర్చి ధర.. దెబ్బతిన్న పత్తి రైతు
-సంక్షోభం దిశగా వ్యవసాయం





**ప్రజాపక్షం/ఖమ్మం :** రైతు పరిస్థితి నానాటికి తీసికట్టు నానంబొట్టు అన్న చందంగా మారింది. పెరిగిన పెట్టుబడులు తగ్గిన దిగుబడుల నేపథ్యంలో వ్యవసాయ రంగం కుదేలవుతుంది. ఏడాది లాభాలు రెండేళ్ల నష్టాన్ని పూడ్చుతున్నాయన్న చందంగా తయారైంది రైతు పరిస్థితి. ఈ ఏడాది కొన్ని పంటలకు వాతావరణం అనుకూలించగా మరికొన్ని పంటలకు

మిగతా 2లో..

## సిపిఎం జిల్లా కార్యదర్శిగా నున్నా తిరిగి ఎన్నిక



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా కార్యదర్శిగా నున్నా నాగేశ్వరరావు తిరిగి ఎన్నికయ్యారు. సత్తుపల్లిలో బుధ, గురువారాల్లో జరిగిన 22వ మహాసభలో 42 మందితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా నున్నా నాగేశ్వరరావు మూడో సారి ఎన్నిక కాగా కార్యదర్శి వర్గ సభ్యులుగా యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, భూక్యా వీరభద్రం, వై. విక్రం, బొంతు రాంబాబు, బండి పద్మ, యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్‌లు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా మెరుగు సత్యనారాయణ, బండారు రమేష్, పారుపల్లి ఝాన్సీ, పి. రమ్య, నందిపాటి మనోహర్ సహా 31 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుల అవసరం పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు సాగిస్తామన్నారు. ఒక పక్క మతోన్మాదం, మరో పక్క కార్పొరేటీకరణ దేశానికి ఇబ్బందికరంగా మారాయని ఆయన తెలిపారు. సిపిఎంను ప్రజా ఉద్యమాల్లో ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు.

## భక్తరామదాసు ఆధునీకరణకు
# డిపిఆర్ తయారు చేయండి

-ఆకర్షణీయంగా కళాక్షేత్రం ఆధునీకరణ
-ప్రైవేటు ఫంక్షన్ హాళ్లకు దీటుగా తీర్చిదిద్దాలి : కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరణ చేసేందుకు డిపిఆర్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం నగరంలోని శ్రీభక్త రామ దాసు కళాక్షేత్రాన్ని సందర్శించి కళాక్షేత్రంలో చేపట్టిన ప్రూఫ్ లీకేజీ మరమ్మతు పనులు, ఎంట్రీ కలర్ వాష్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మంజిల్లాలో ఉన్న శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి ప్రైవేటు ఫంక్షన్ హాళ్లకు దీటుగా తయారు చేయాలన్నారు. కళాక్షేత్రంలో ఇంటీరియల్ మరింత ఆకర్షణగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగుపర్చడం, డయాస్ ఏర్పాటు, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటు, గోడలకు ఆకర్షణీయమైన వాల్ పెయింటింగ్స్, సిటింగ్ అరైంజ్‌మెంట్స్, బయట పరిసరాల్లో గ్రీనరీకి చర్యలు వంటి వివిధ అంశాలకు సంబంధించి హైదరాబాద్ నుంచి ఆర్కిటెక్చర్‌ను పిలిపించి డిజైన్ మోడల్ రూపొందించి డిపిఆర్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో దీక్షారైనా, డిప్యూటీ ఇంజనీర్ మహేష్‌బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా సిపిఐ శతవసంతాల
# పండుగ జరుపుకుందాం




**ప్రజాపక్షం/పాల్వంచ:** వాడవాడలా సిపిఐ శతవసంతాలు పండుగ జరుపుకుందామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో సిపిఐ మండల, పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ డిసెంబర్ 26నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను

మిగతా 2లో..

-రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన హోంశాఖ మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి
-స్థానిక సమరానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి
-అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలాచొరవ తీసుకోవాలి
-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

# తగ్గుతున్న ధరలు..ఆందోళనలో రైతులు..!

(మొదటిపేజీ తరువాయి)



ప్రతిబంధకంగా మారింది. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు దిగజారుతున్న వేళ రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఏడాది ప్రభుత్వం ప్రకటించిన బోనస్ మద్దతు ధర కూడా పర్వాలేదని భావిస్తున్న తరుణంలో ధాన్యం విక్రయం రైతుకు కొత్త కష్టాలు తెచ్చిపెడుతుంది. రకరకాల కొర్రీలతో ధాన్యం కొనుగోలు సజావుగా సాగడం లేదు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ఆకాశం మేఘావృతమై ఉండడం తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మరింత ఇబ్బందికరంగా మారింది. సాంబమసూరి అయిన కొన్ని చోట్ల పేచీలు పెడుతూ ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది పత్తి రైతు పరిస్థితి దయనీయంగా మారింది. జూన్ మాసం నుండి అధిక వర్షాలు పత్తి రైతులను నష్టపరిచాయి. పత్తి ఎదుగుదల లేకపోవడం, ఎదిగినా అంతగా కాపు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎకరాకు మూడు నాలుగు క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదు. దీనికి తోడు ధర కూడా రాష్ట్ర ప్రభుత్వం రూ.7,521 నిర్ణయించిన మార్కెట్‌లో మాత్రం ఈ ఏడాది ఐదువేల రూపాయలకు మించి కొనుగోలు చేయలేదు. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా రంగంలోకి దిగినప్పటికీ రైతులకు సానుకూలత లభించలేదు. ఇప్పటికీ పత్తి విక్రయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సిసిఐ రైతుల కంటే మధ్య దళారుల నుంచి ఎక్కువగా కొనుగోలు చేస్తుందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మిర్చి రైతుకు కూడా ఈ ఏడాది నష్టాలు తప్పేటట్లు కనిపించడం లేదు. గతేడాది క్వింటా రూ.20వేల వరకు పలికిన మిర్చి ఇప్పుడు రూ.12వేల నుంచి రూ. 13 వేల మధ్య నడుస్తుంది. శీతల గిడ్డంగుల్లో ఇప్పటికే లక్షల క్వింటాళ్ల మిర్చి నిల్వ ఉంది. ఈ ఏడాది పెట్టుబడులు కూడా గణనీయంగా పెరిగాయని రైతులు వాపోతున్నారు. తెగుళ్ల కారణంగా క్రిమిసంహారక మందుల వాడకం పెరిగిందని, పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో ధర అధికంగా పలకాల్సిన నేపథ్యంలో సగానికి పడిపోవడంతో మిర్చి రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. గత పదేళ్ల వ్యవసాయ రంగాన్ని పరిశీలిస్తే రెండేళ్ల నష్టం ఏడాది లాభం అన్న సామెతగా సాగుతుంది. ఒక ఏడాది కాస్త ఫర్వాలేదనుకుంటే మరో ఏడాది తీవ్రమైన నష్టం వస్తున్నది. కొంత ప్రకృతి కారణమైతే పాలకులకు ధరలపై నియంత్రణ లేకపోవడం, పెట్టుబడి ధర మద్దతు ధర నిర్ణయించకపోవడం ఈ పరిస్థితికి కారణమవుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే వ్యవసాయం నష్టాల కార్ఖానాగా మారిపోతుంది. ప్రభుత్వం వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుంది..

**ప్రజాపక్షం/కారేపల్లి :** సమాజంలో మారుతున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిణామాల నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తిస్తున్నారని ఆయన తెలిపారు. కారేపల్లి, కామేపల్లి మండలాల సిపిఐ కౌన్సిల్ సంయుక్త సమావేశం గురువారం కారేపల్లి క్రాస్ రోడ్డులో కామేపల్లి మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన హేమంతరావు మాట్లాడుతూ ప్రపంచంలో వామపక్ష అనుకూల తీర్పులు వస్తున్నాయని భారతదేశంలో కూడా బిజెపి అనుసరిస్తున్న విధానాలు, పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, నిరుద్యోగం నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో కమ్యూనిస్టుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ప్రజా అనుకూలమైన అనేక చట్టాలు రూపొందించబడ్డాయన్నారు. త్యాగాలతో పునీతమైన కమ్యూనిస్టు పార్టీ శత సంవత్సర ప్రారంభ సభ ఈనెల 2న ఖమ్మంలో జరుగుతుందని హేమంతరావు తెలిపారు. ప్రారంభ సభ సందర్భంగా ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించనున్నామని భక్త రామదాసు కళాక్షేత్రంలో సభ జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామం నుండి సభకు తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లా సిపిఐకి ఒక చరిత్ర ఉందని పార్టీ నేతృత్వంలో అనేక చారిత్రాత్మక పోరాటాలు జరిగాయన్నారు. ఆ చరిత్రను నేటి తరాలకు అందించేందుకు ఆవిర్భావ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందే అనేక కేసులను, నిర్బంధాలను ఎదుర్కొన్న కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర్యం తర్వాత మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. ఇటువంటి ఘన చరిత్ర కలిగిన పార్టీ భారతదేశంలో సిపిఐ మాత్రమేనని సిపిఐ సభకు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఏపూరి లతాదేవి, తాతా వెంకటేశ్వర్లు, ఉంగరాల సుధాకర్, పుచ్చకాయల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా సిపిఐ శతవసంతాల

# పండుగ జరుపుకుందాం

(మొదటిపేజీ తరువాయి)



త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని, డిసెంబర్ 26న ప్రతి ఇంటిపై ఎర్రజెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. క్షేతరంలో ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే సిపిఐకి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నా రు. ప్రతి పంచాయితీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుండి ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో అర్హులైన పేదలకు మంజూరయ్యేలా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకుని జరుగుతున్న సర్వేలో భాగస్వాములు కావాలని కోరారు. పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత, ఈ దేశంలో అందరికీ సమాన హక్కులు కలిగి ఉండాలని పరితపించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌పై అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఏ రాజ్యాంగం మీద అయితే ప్రమాణం చేసి, ఏ రాజ్యాంగం వలన పదవి అనుభవిస్తున్నాడు ఆ పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందరరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శనగరపు శ్రీనివాసరావు, ఎండి అస్లాం, నరహరి నాగేశ్వరరావు, ఇట్టి వెంకట్రావ్, నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు, వర్క అజిత్, వై వెంకట్రామయ్య, మడుపు ఉపేంద్రచారి, మన్నెం వెంకన్న, ఎస్‌కే రెహమాన్, వల్లపు యాకయ్య, నాగమల్ల సత్యనారాయణ, కరీం, జకరయ్య సత్యనారాయణ, వైఎస్ గిరి, మాజీ సర్పంచులు భూక్యా విజయ్, హరి, సపావత్ వెంకటరమణ, వగెల పద్మ, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, బిక్కులాల్, వేములపల్లి శ్రీను, చంచలపు శ్రీను, కోడి నాగేశ్వరరావు, కొత్త సురేష్, బాణోత్ రంజిత్, సాయిలు శ్రీను, ఎర్రగడ్డ ప్రభాకర్, ఉప్పుశెట్టి రాకేష్, శ్రీనివాసరావు, వెంకన్న, రేగు కృష్ణమూర్తి, రాము, కృష్ణ, ఆదినారాయణ, గురుమూర్తి, చంద్రశేఖర్, సుంకర రంగారావు, ఎస్‌కే కసీం, విజయ్‌కుమార్, సంఘ మిత్ర కమటమేశ్వరమ్మ, వాడే లక్ష్మి , మేరమ్మ, ఎస్‌కే లాల్ పాషా, అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లు పికేసిన ఘటనలో మూడు నెలల జైలు శిక్ష

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** సరిహద్దు రాళ్లు పికివేసిన ఘటనలో మూడు నెలల జైలు శిక్ష, రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ ఖమ్మం రెండవ అదనపు ప్రథమ శ్రేణి న్యాయస్థానం న్యాయాధికారి ఏపూరి బిందుప్రియ గురువారం తీర్పునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల గ్రామానికి చెందిన దార శేషయ్య, దార నాగభూషణం, దార ఎల్లయ్య, బి. శ్రీను, చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, చెరుకూరి లక్ష్మ య్యలకు ఈ శిక్ష విధించారు. గంజి వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుదిమళ్ల గ్రామంలో సర్వే నెం.159, 161లో 26 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని మిషన్ భగీరథ వారు ఆక్రమించుకుంటారని హైకోర్టును ఆశ్రయించగా 31 ఆగస్టు 2016 నాడు రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించారు. అట్టి హద్దులను సెప్టెంబర్ ఆరు 2016న పైన పేర్కొన్న నిందితులు ట్రాక్టర్‌తో హద్దులను తొలగించారని గంజి వెంకటేశ్వర్లు ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు రుజువు కావడంతో న్యాయమూర్తి పైన పేర్కొన్న విధంగా తీర్పునిచ్చారు. ఈ కేసులో మొదటి నిందితుడు దార శేషయ్య కోర్టుకు హాజరు కాకపోవడంతో నాన్‌బెయిలబుల్ వారెంట్ ఇచ్చారు.

## గురుకులానికి పొంగులేటి డిజిటల్ పరికరాల వితరణ

### -అందించిన దయాకర్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పొంగులేటి చారిటబుల్ ట్రస్టు తరుపున ఖమ్మం రాపర్తి నగర్‌లోని మైనార్టీ జూనియర్ గురుకుల కళాశాలలో విద్యా బోధనకు సంబంధించిన డిజిటల్ పరికరాలను అందించారు. మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి డిజిటల్ పరికరాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునీక సౌకర్యాలతో విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెరుగుతాయన్నారు. సాంకేతిక విద్య ద్వారా గుణాత్మకత పెరుగుతుందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తున్నారని ప్రభుత్వ విద్య అభివృద్ధి కొరకు ఆయన ప్రత్యేక దృష్టిసారించారని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అఖిల, మార్కెట్ మాజీ ఛైర్మన్ రాజశేఖర్, కార్పొరేటర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వీడియో జర్నలిస్టుకు ఐజెయు సాయం



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వీడియో జర్నలిస్టుకు టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మంజిల్లా వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జాకీర్ హుస్సేన్ గాయపడ్డారు. కాలుకు తీవ్ర గాయమైంది. ఆయనను పరామర్శించిన యూనియన్ నేతలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఐజెయు రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, నాయకులు మాటేటి వేణుగోపాల్, శివ, కనకం సైదులు, ఎం. భూపాల్, జనార్ధనాచారి, నామ పురుషోత్తం, చెరుకుపల్లి శ్రీనివాస్, ఆలస్యం అప్పారావు, సంపత్, వినయ్, ఫయాజ్, హర్షద్, విజయ్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేయండి

### -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం



**ప్రజాపక్షం/ఖమ్మం :** సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26న ఖమ్మంలో జరగనున్న ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం కోరారు. 26వ తేదీ ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని పాత ధర్నాచౌక్ నుంచి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు ప్రదర్శన ఉంటుందని సలాం తెలిపారు. ఆవిర్భావ సభ జయప్రదం కోరుతూ గురువారం ఖమ్మంలోని పాత రైతు బజార్ సెంటర్ లెనిన్ నగర్ తదితర ప్రాంతాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కమ్యూనిస్టు 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా 99 ఏళ్ల పోరాట క్రమాన్ని మననం చేసుకుని భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, సిపిఐ నాయకులు ఎస్‌కె చానా, జ్వాలా నర్సింహారావు, కార్ల రాజు, లాలు, కందుకూరి కృష్ణవేణి, పి. ఆదిలక్ష్మి , యోబు, అనిల్ సింగ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శర వేగంగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శరవేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలలో సర్వే ను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే ను నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సర్వే ను సకాలంలో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అదే విధంగా గ్రామాలలో పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు. ప్రజలను చైతన్యం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు కలుషితంగా కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పలు గ్రామాలలో మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. నిర్వహకులు వంట వండే సమయంలో పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. అదే విధంగా విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సిపిఐ వ్యతిరేకం కాదు



**-బాధితులకు పరిహారం చెల్లించాలి**
**-సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** అభివృద్ధికి సిపిఐ ఎప్పుడు వ్యతిరేకం కాదని రోడ్డు విస్తరణతో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. గురువారం ఖమ్మం నగరంలోని కొత్తగూడెంలో రోడ్డు విస్తరణలో ఇండ్లు, షాపులు కోల్పోతున్న బాధితులను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో సిపిఐ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం స్తంభాని నగర్ నుండి చింతకాని మండలం కోదుమూరుకు వెళ్లే అల్లిపురం, కొత్తగూడెం రహదారి విస్తరణతో అనేక ఏళ్లుగా ఇండ్ల నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్న పేద, మధ్యతరగతి ప్రజలు ఇండ్లు, షాపులు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి కమ్యూనిస్టు పార్టీ అడ్డుకాదని కాని అనేక ఏళ్లుగా నివాసం ఉంటున్న పేద ప్రజలకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. ఇండ్లు కోల్పోతున్న వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్పోరేషన్‌లో విలీనమైన కొత్తగూడెంలో రహదారుల వెడల్పుతో సుమారు 40 ఇండ్ల వరకు రోడ్డు విస్తరణలో పోతున్నాయని వారికి ఎటువంటి ఆధారం లేదని ప్రభుత్వంతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, పరిహారాన్ని అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె జాని మియా, నాయకులు ప్రతానపు రామనాథం, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, గద్దం నాగేశ్వరరావు, మాలకొండయ్య, రావుల సంజీవరావు, షేక్ పకీర్, బుడిగె వెంకన్న, కర్రి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే సిపిఐ భారీ ర్యాలీని జయప్రదం చేయండి




**సిపిఐ జిల్లా నాయకులు దొండపాటి రమేష్**

**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఈనెల 26 న ఖమ్మంలో జరిగే సిపిఐ నూరేళ్ల భార్షికోత్సవ భారీ ర్యాలీని జయప్రదం చేయాలని కొణిజర్ల మండలం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని సిపిఐ జిల్లా నాయకులు మాజీ జెడ్పీటిసి దొండపాటి రమేష్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రం కొణిజర్లతోపాటు పల్లిపాడు, దిద్దుపూడి, చిన్నగోపతి గ్రామాల్లో గరువారం వారు విస్తతంగా పర్యటించి ప్రచారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు పేదప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా నిరంతరం పోరాడే సిపిఐ నేటి తరాలకు స్ఫూర్తిదాయకంగా నూరేళ్ల వసంతాలతో ముందుకుసాగుతుందని వారు పేర్కొన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడి కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తు అనేక పోరాటాలతో సాధించుకున్న ప్రజాప్రయోజన చట్టాలను రద్దుచేయడం దురదృష్టకరమని ఆరోపించారు. రానున్న కాలంలో పేదప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురికానున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇళ్లస్థలాలు, ఇండ్లు, రేషన్‌కార్డులు, పెన్షన్లు, విద్య, వైద్యం కనీససౌకర్యాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. ప్రజలను చైతన్యవంతులను చేసి సమస్యల పరిష్కారం కోసం సుదీర్ఘచరిత్ర కలిగిన సిపిఐ నూరేళ్ల వసంతాల స్ఫూర్తితో మరో శక్తివంతమైన సమరశీలపోరాటాలకు ప్రజలు సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి స్వర్ణరమేష్ , రైతుసంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య, సిపిఐ నాయకులు పుట్టా సత్యనారాయణ, తుప్పతిరామారావు, అడపా కృష్ణయ్య, ప్రసాద్, ఖాజాభి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా॥ బిఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యాలను ఖండిస్తూ ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కమిటీ, జిల్లా ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఏఐసిసి, టిపిసిసి, టిపిసిసి ఎస్‌సి సెల్ పిలుపు మేరకు గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటీ, ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి హోంశాఖ మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మతో పాత బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బొడ్డు బొందయ్య లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌పై రాజ్యసభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే కేంద్ర మంత్రి వర్గం నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలకు హోంశాఖ మంత్రి అమిత్‌షా తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో




నాయకులు పుచ్చకాయల వీరభద్రం, వడ్డెబోయిన నర్సింహారావు, దొబ్బల సౌజన్య, ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతోనే లక్ష్యసాధన సులభం



**- సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ శ్రీవి.వి జే.డీ లక్ష్మినారాయణ**
**- శ్రీ చైతన్యలో అట్టహాసంగా ముగిసిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమం**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని పొన్నెకల్లు పంచాయతీపరిధిలోని శ్రీచైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌లో గత రెండురోజులుగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య ఇంటర్మీడియట్ విద్యార్థుల వ్యక్తిత్వ వికాస కార్యక్రమం గురువారంతో అట్టహాసంగా ముగిసింది. దీనికి సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ శ్రీవి.వి జే.డీ లక్ష్మి నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో లక్ష్మి నారాయణ ప్రసగించారు. ఆత్మ విశ్వాసము, క్రమశిక్షణతోనే విద్యార్థుల లక్ష్య సాధనను సులభంగా చేదించవచ్చన్నారు.ప్రతి ఒక్క విద్యార్థిలో ఒక విశిష్టమైన సామర్థ్యం ఉంటుందని, దానికి పదును పెట్టి విజయాన్ని సాధించవచ్చన్నారు. అందుకు శ్రీ చైతన్య బెస్ట్ ఛాయిస్‌గా ఉపయోగపడుతుందన్నారు. మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ...పోటీ పరీక్షలలో ఎదురయ్యే ఒత్తిడిని తొలగించి, విద్యార్థులలో మానసిక ఉత్సాహంతో పాటు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేలా చూస్తామని అన్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ...ఈ ఫెస్ట్2024 ద్వారా చదువుతో పాటు విద్యార్థులకు సామాజిక భాద్యతలను గుర్తు చేసేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.జి.ఎం చేతన్మాధుర్, ఎగ్జిక్యూటివ్ డీన్ వర్మ, ఎ.జి.ఎం సి.హెచ్. బ్రహ్మం, గోపాలకృష్ణ, జి.ప్రకాష్, జోనల్ ప్రిన్సిపాల్ ఎం. రత్నాకర్, యస్.ఐ.టి ప్రిన్సిపాల్ వై. మురళికృష్ణ, డీన్ డాక్టర్ సుదర్శన్,శ్రీ చైతన్య బ్రాంచ్‌ల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** సత్తుపల్లి ఆర్‌టిసి డిపోలో నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ యూ. రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల వరకు ప్రయాణీకులు, ప్రజలు ఫిర్యాదులు, సలహాలు, సూచలను 9959225962 నంబర్‌కు ఫోన్ చేసి తెలుపవచ్చునన్నారు. ప్రయాణీకులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# చెడుకు దూరంగా, మంచికి దగ్గరగా ఉండాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** చెడు వ్యసనాలు సరదాగా ప్రారంభమై జీవితాలను నాశనం చేస్తాయని, చెడుకు దూరంగా మంచికి దూరంగా ఉండాలని సూచించారు మహిళా శిశు సంక్షేమ శాఖ , బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారిణి సోనీ. శుక్రవారం పట్టణంలోని విశ్వశాంతి,టాలెంట్ , మిరాకిల్ మైండ్ పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు చిన్నారులతో ముచ్చట్లు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక అత్యాచారాలపై అవగాహన కల్పించారు. ప్రముఖంగా ఆడపిల్లలో శరీర మార్పులతో పాటు మానసిక పెరుగుదల పెంపోందించేలా మంచి స్పర్శ, చెడు స్పర్శ అనే ఆంశంపై తాము ఎలా వ్యవహరించాలి. ఎదుటి వారి దుర్బుద్ధిని గ్రహించే విషయంలో తర్ఫీదు ఇచ్చారు. అదేవిధంగా మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే నష్టాలు, అనర్ధాలను వివరించారు. ఇంటర్‌నెట్‌లో అశ్లీల దృశ్యాలకు పిల్లలు ఆకర్షితులవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్‌మెంట్ నుండి అనిత, ఆయా పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వరావుకు మరో పురస్కారం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వరావుకు మరో పురస్కారంతో గౌరవించబడ్డారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఈ నెల 12వ తేది సుందరయ్య కళానిలేవు నందు జరిగిన సన్మాన సభలో గౌరవనీయులు దైవజ్ఞ శర్మ, మందటి కృష్ణారెడ్డి, జాతీయ వినియోగదారులు పౌరుషం అధ్యక్షులు ఎస్పీ భారతి, కూచిపూడి నాట్ గురువులు వీ లక్ష్మి , నాగేశ్వరి, కుల నిర్మూలన సంఘ గౌరవ సలహాదారు పెంటపాటి కృష్ణాది శేషు. కేంద్ర ఫిలం సెన్సార్ బోర్డు మెంబర్ వేముల గౌరీ శంకర్, వినియోగదారుల సమాఖ్య అధ్యక్షులు మరియు గౌరవనీయులు జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య, హైకోర్టు జడ్జి చైర్‌పర్సన్, లైన్ ఎస్ సూర్యనారాయణ తదితరులు డాక్టర్ వెంకటేశ్వరరావుని హైదరాబాదులోని సుందరయ్య కళానింది ఘనంగా సత్కరించారు. షీల్డ్ మెమెంటోతో వెంకటేశ్వరరావు దంపతులను సత్కరించి, వారి సేవలను కొనియాడారు.

# ఆయన మాకు దేవుడే..

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు ఆయనకు క్షమాపణ చెప్పాలంటూ బహుజన నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న పార్లమెంటు సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్, అంబేద్కర్ అని ఈ మధ్యన అంబేద్కర్ పేరు జపించడం వ్యాసం అయిపోయింది అని అన్నిసార్లు భగవన్నామ స్మరణం చేసి ఉంటే 7 జన్మలలో స్వర్గం ప్రాప్తించేది ... వ్యాఖ్యానించడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు.మాలాంటి కోట్ల మంది ప్రజలకు అంబేద్కర్ దేవుడనే విషయాన్ని మంత్రులు, మోదీ ప్రభుత్వం గుర్తెరగాలన్నారు. ఆయన దేవుడి కంటే తక్కువేం కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యాసా నరేష్ , బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు వీరస్వామి, ఇడుపుల రాజు, బిఎస్పి పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి జెర్రిపోతుల నరేష్, సిపిఎం పార్టీ నాయకులు గార్లపాటి వెంకట్, గుండెపూడి మాజీ సర్పంచ్ చింత జగన్నాథం, రాములు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సిఎం కప్ కబడ్డీ టోర్నమెంట్‌లో జూలూరుపాడుకు ద్వితీయస్థానం





**ప్రజాపక్షం/జూలూరుపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి సీఎం కప్ కబడ్డీ టోర్నమెంటులో జూలూరుపాడు మండలం ద్వితీయ స్థానం సాధించింది. మండలం నుండి కొడెం సాయి, బి. బాలు ప్రతిభాపాటవాలు కనబరిచి రాష్ట్రస్థాయి సీఎం కప్పు లో స్థానం సంపాదించారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 27 నుండి జనవరి రెండో తారీకు వరకు హైదరాబాద్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీలకు జూలూరుపాడు మండలం నుండి ఇద్దరు యువకులు క్రీడా నైపుణ్యం కనపరిచి రాష్ట్రస్థాయి లో జరిగే కబడ్డీ టోర్నమెంటుకు ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఇద్దరు విద్యార్థులు విద్యార్థులను ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీఓ, ఎంఈఓ తదితరులు అభినందించారు.

# ఏజెన్సీలో చట్టాలను ఉల్లంఘించి రియల్ వ్యాపారం..!



**-కొండాయిగూడెం వ్యవసాయ భూములపై కన్నేసిన రియల్ మాఫియా**
**-జోగు నిద్ర నటిస్తూ అడుగడుగునా సహకరిస్తున్న అధికారులు**





**ప్రజాపక్షం/కామేపల్లి:** ఏజెన్సీలో అడుగడుగునా చట్టాల ఉల్లంఘన జరుగుతుంది. కాపాడాల్సిన అధికారులు రియల్ మాఫియాకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. దీంతో ఇక్కడి వ్యవసాయ భూములపై రియల్ మాఫియా కన్ను పడటంతో వారికి రెవెన్యూ, ఐబి అధికారులు యదేచ్ఛగా సహకరించడంతో వ్యవసాయ భూములు కాస్త ప్లాట్లుగా మారి అమ్మకాలు కొనసాగుతున్నాయి. వేరే ప్రాంత రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి నిబంధనలను ఉల్లంఘించి కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ కొండాయిగూడెం రెవెన్యూలోని సర్వే నెంబర్ 05లో నాలుగు ఎకరాల వ్యవసాయ భూమికి ఎకరం కోటి 30లక్షలకు మహబూబాబాద్ జిల్లా బయ్యారంకు చెందిన రియల్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఈ భూముల్లో ఉన్న కొబ్బరి చెట్లను ఫారెస్ట్ అధికారుల పర్మిషన్ తీసుకోకుండా నరికించి వ్యర్థాలను పక్కనే ఉన్న చాకిరాయి కుంట చెరువులో పోశారు. ఇంత జరిగిన కనీసం స్పందించాల్సిన ఐబి అధికారులు ఈ వ్యాపారులకు జీ హుజూర్ అంటున్నారే తప్ప ఇప్పటి వరకు చిన్న నోటీస్ కూడా ఇవ్వలేదు. ఈ భూమిని చదును చేసి వేరే ప్రాంత(గిరిజనేతరులు) రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లుగా మార్చి యదేచ్ఛగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఏజెన్సీలో వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చాలంటే ఆ భూమిని కమర్షియల్‌గా మార్చాలి ప్లాట్లను కేవలం గిరిజనులకే అమ్మాల్సి ఉంటుందని అలా జరగటం లేదు. ఇది తెలుసుకున్న లంబాడి హక్కుల పోరా సమితి నేతలు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆలస్యంగా స్పందించి రెవెన్యూ అధికారులు వ్యవసాయ భూమి యజమానితో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులను తమ కార్యాలయానికి పిలిపించుకొని వారితో తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుదీర్ఘంగా మంతనాలు జరిపి భూయజమానికి వారు సలహా ఇచ్చి ఆ భూమిని తాను ఎవరికి అమ్మలేదని దరఖాస్తు రాయించుకొని చేతులు దులుపుకున్నారు. ఇందులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కీలకంగా వ్యవహరించి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ము కాస్తున్నట్లు తెలుస్తుంది. ఈ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గత చరిత్ర అంతా అవినీతిమయంగా మారింది. ఇప్పటికే తాను పని చేసిన ప్రాంతాలలో అవినీతి ఆరోపణలపై రెండు సార్లు సస్పెండ్ అయిన తన వ్యవహార శైలి మార్చుకోకుండా డబ్బులు వచ్చే అన్ని వ్యవహారాల్లో ముందుండి తల దూరుస్తూ తనపై అధికారులను కూడా తప్పుదోవ పట్టిస్తాడని కార్యాలయం ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఇలాంటి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఖజానాకు రావలసిన ఆదాయం గండికొట్టినట్లు అయ్యింది. ఇలాంటి అధికారులపై న్యాయ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ నరేష్ డిమాండ్ చేశారు. లేకుంటే ప్రత్యక్ష ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. దీనిపై స్థానిక తహసీల్దార్ సుధాకర్‌ను వివరణ కోరగా తమకు విషయం తెలియగానే కొండాయిగూడెం రెవెన్యూ పరిధిలోని సంబంధిత రైతును పిలిపించి వివరణ కోరామని తాను తన భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎవరికి అమ్మలేదని లిఖితపూర్వకంగా తమకు రాసిచ్చారని తెలిపారు. తమ కార్యాలయానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎవరు వచ్చి తమను కలవలేదని వెల్లడించారు. సంబంధిత రైతు నిబంధన విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు నమ్మితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని చాటాలి : కలెక్టర్







**ప్రజాపక్షం/పాల్వంచ:** విద్యార్థులు ఒకరినొకరు గౌరవించుకుంటూ క్రమ శిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ పాల్వంచలో రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అంతర్జాతీయ, జాతీయస్థాయిలో ప్రతిభ చూపి తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడంలో సంక్షేమ గురుకులాల్లో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది చేస్తున్న కృషి ఇతరులకు ఆదర్శనీయమన్నారు. సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటుతూ అంతర్జాతీయ వేదికల మీద ప్రతిభ చూపడం వీరి కృషికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో ప్రతిభ చూపడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చురుకుదనం కలుగుందని అన్నారు.

**చదువుతో పాటు క్రీడలకు సమప్రాధాన్యత ఇస్తున్నాం....**

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదువుతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యతను ఇస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ సెక్రెటరీ బి సక్కు నాయక్ అన్నారు. స్టేట్ స్పోర్ట్స్ మీట్2024ను చక్కటి వాతావరణంలో నిర్వహిస్తున్న సంబంధిత అధికారులందరిని అభినందించారు. సంక్షేమ గురుకులాలు స్పష్ట మైనలక్ష్యంతో అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేకమైన క్రీడా నిపుణులతో విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. అదే విధంగా పాల్వంచ ఆర్ట్ టీచర్ ఎం సుభాష్ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన ఆర్ట్ గ్యాలరీ, ఫోటో గ్యాలరీ అందరి ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్, జ్యోతిబాపూలే తదితర మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం త్రివర్ణ పతాకం, సంక్షేమ గురుకులాల పతాకం, ఒలంపిక్ పతాకాలను కలెక్టర్ జితేష్ వి పాటిల్, గురుకులాల జాయింట్ సెక్రెటరీ సక్రు నాయక్, జోనల్ అధికారి కొప్పుల స్వరూప రాణిలు వరుసగా ఆవిష్కరించారు. అనంతరం స్టేట్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచకగా క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపారు. విద్యార్థుల మార్చ్ ఫాస్ట్, క్రీడా విన్యాసాలు వీక్షకుల ఒళ్ళు గగుర్పొడిచేలా కొనసాగాయి. తెలంగాణలోని ఏడు జోన్లు(కాళేశ్వరం జోన్, బాసర జోన్, రాజన్న సిరిసిల్ల జోన్, భద్రాద్రి జోన్, యాదాద్రి జోన్, చార్మినార్ జోన్, జోగులాంబ జోన్, నుండి మొత్తం 1358 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదే విధంగా డాక్టర్ మధుబాబు, డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో క్రీడల్లో గాయపడిన క్రీడాకారులకు ప్రథమ చికిత్స చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరం తమ సేవలను కొనసాగించింది. ఈకార్యక్రమంలో పాల్వంచ తహసీల్దార్ జి వివేక్, ఎంపీడీవో బి నారాయణ, మల్టీ జోనల్ ఆఫీసర్ కాంపాటి అలివేలు, భద్రాద్రి జోన్ జోనల్ అధికారి కొప్పుల స్వరూప రాణి, 3వ జోన్ జోనల్ ఆఫీసర్ కె ప్రత్యూష, స్థానిక పాల్వంచ గురుకుల ప్రిన్సిపల్ పివిఎస్ పాపారావు, సీనియర్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కన్నెకంటి వెంకటేశ్వర్లు, ఖమ్మం డిసిఓ రాజ్యలక్ష్మి, సీనియర్ ప్రిన్సిపల్స్ ఎస్సీ రాజు, నాగేశ్వరరావు, ఎం స్వరూప, తుమ్మల విజయదుర్గ, చావ జ్యోతి, శ్రీలత, లిల్లీ, మైథిలీ, సిహెచ్ రాధాకృష్ణమూర్తి, గంటేల సునీల్, స్టేట్ స్పోర్ట్స్ మీట్ ఓవరాల్ ఇన్‌చార్జ్ సట్ల శంకర్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్స్ కె వాసు, జి శ్రీనివాస్, మీడియా ఇన్‌చార్జ్ ఐపాల సైదులు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, పుల్లారెడ్డి, గుగ్గిళ్ళ శ్రీనివాస్, రంగారావు, కర్నాటి వెంకటేశ్వరరావు, శ్రీలం కృష్ణారెడ్డి, మల్లేష్, శరత్, రమేష సూపరింటిండెంట్ బి రామ్‌దాస్, రిణాధారి, పి సరోజ, వైస్ ప్రిన్సిపాల్ యస్ అన్వేష్, యమ్ నాగేశ్వరరావు, కుసుమ రామకృష్ణ, పాషా, మారోజు రమేష్, బి లక్ష్మ, రాజేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్స్ రావుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం విద్యార్థికి బయాలజీ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి




**ప్రజాపక్షం/అశ్వాపురం:** ఈనెల 18న కొత్తగూడెంలో జరిగిన జిల్లా స్థాయి బయాలజీ టాలెంట్ టెస్ట్‌లో ఇంగ్లీష్ మీడియం నందు 50 మార్కులకు గాను 49 మార్క్స్‌తో జిల్లాలో ప్రథమ స్థానం పొందిన విశాల్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యోగితవేణి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా బయాలజీ ఉపాధ్యాయులు జ్యోతి, హనుమంతరావులు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు కెఎ పాల్ మద్దతు



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె ఏ పాల్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ్ముడు రేవంత్ ఈ చిరుద్యోగులు పడుతున్న బాధలు నీకు కనబడట్లేదా వెంటనే వీరిని రెగ్యులర్ చేయాలని, నీకు ఈరోజు నుండి సరిగ్గా 30 రోజుల పాటు సమయం ఇస్తున్నానని, జనవరి 2వ తేదీ నాటిని వీరిని రెగ్యులర్ చేసి ముఖ్యమంత్రి పదవిలో ఉంటావో లేక తప్పించి వేరే వారిని పెట్టమంటావో నువ్వే డిసైడ్ చేసుకోవాలని, ఒక వేళ 30 రోజులలో రెగ్యులర్ చేయకపోతే జమిలి ఎన్నికలలో ప్రజా శాంతి పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే వీరిని రెగ్యులర్ చేస్తామని తెలిపారు. అనంతరం గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు రమేష్ రాథోడ్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని, కనీస ఉద్యోగ భద్రత కల్పించాలని, సర్వీస్ రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిటిఏ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర నాయకులు బానోత్ రాములు నాయక్, బాలకృష్ణ సపవట్, రత్నాకర్, మోతిలాల్, అధ్యక్ష, కార్యదర్శులు మోహన్, చందు, మహిళా అధ్యక్షురాలు తులసి, నాయకులు పార్వతి, సిద్దయ్య, సురేష్, అర్జున్, దేవి మాలోత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ సర్వే ముమ్మరంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇంటింటి సర్వేను ముమ్మరంగా నిర్వహించాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. పారదర్శకంగా సర్వే నిర్వహించి సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. గురువారం మేజర్ పంచాయతీలోని గౌరబజార్, కోత మిషన్ బజార్‌లలో పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న లబ్దిదారుల సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ప్రసాదరావు, ఈఓ కె.శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/కారేపల్లి:** సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ నూతన కార్యవర్గంలో కారేపల్లి మండలంకు చెందిన కొండబోయిన నాగేశ్వరరావు మూడోవ సారి ఎన్నికైనారు. సత్తుపల్లిలో జరిగిన 22వ జిల్లా మహాసభలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ జిల్లా కమిటీకి నాగేశ్వరరావు ఎన్నికైనారు. జిల్లా కమిటీ సభ్యులుగా ఉంటూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేస్తున్న కొండబోయిన నాగేశ్వరరావు మండలంలో పార్టీని బలోపేతం చేయడంలో విశేష కృషి చేస్తున్నారని, ఆయన పనితీరుతో మూడవ సారి జిల్లా కమిటీకి ఎన్నికైనారు. నాగేశ్వరరావు జిల్లా కమిటీకి ఎన్నిక కావడంపై ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

# చిరుజల్లులు.. ఆందోళనలో రైతులు



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అల్పపీడన ప్రభావంతో మండల వ్యాప్తంగా తుఫాన్ ప్రభావం అలుముకుంది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం మండలంలో తుఫాన్ ప్రభావంతో చిరుజల్లులు కురవటంతో రైతులు ఉరుకులు పరుగులు తీశారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడవకుండా ఉండేందుకు పరదాలు తెచ్చి రాసులపై కప్పారు. మరికొందరు రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్లపై ఇళ్లకు తరలించారు. తుఫాన్ ప్రభావంతో మండలంలో వర్షం కురిసే అవకాశం ఉండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని, చేతికొచ్చిన ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అశ్వారావుపేట సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ సూచించారు. వరిపంటతో పాటు పొగాకు, పత్తి, ఇతర కూరగాయల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పోలీస్ నిఘాలో వైరా బస్టాండ్






**ప్రజాపక్షం కథనంతో కదిలిన షీ టీమ్**



**ప్రజాపక్షం/వైరా:** వైరా ఆర్‌టిసి బస్టాండ్ నందు ఎట్టకేలకు చాలా రోజుల తర్వాత మళ్లీ షీటీమ్ బృందం కనిపించింది. రెండు రోజుల క్రితం ప్రజాపక్షం దినపత్రికలో వైరా బస్టాండ్‌లో కొరవడిన నిఘా నేత్రం అనే శీర్షికను ప్రచురించడం జరిగింది. ఈ శీర్షికకు స్పందించిన అధికార యంత్రాంగం వైరా ఆర్‌టిసి బస్టాండ్ నందు పోలీస్ నిఘాను ఏర్పాటు చేశారు. అదేవిధంగా షీ టీమ్ బృందం బస్టాండ్ ఆవరణలో అవగాహన సదస్సు కూడా నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కేవలం ప్రకటనకే పరిమితం కాకుండా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ ఉండేవిధంగా చూడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారు. ఎందు కంటే నిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో వైరా ఆర్‌టిసి బస్టాండ్ రద్దీగా ఉంటుంది. దాంతో గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థిని, విద్యార్థులు చదువుకోవడానికి మండల కేంద్రానికి వస్తూ పోతూ ఉన్నారు. అదే క్రమంలో ఎంతోమంది ఉద్యోగులు కూడా విధి నిర్వహణకు వైరా ఆర్‌టిసి బస్టాండ్ నుంచి వెళుతున్నారు. పోలీసులు ప్రజల భద్రత దృష్టిలో పెట్టుకొని వైరా ఆర్‌టిసి బస్టాండ్‌లో గట్టి బందోబస్త్ కూడా ఏర్పాటు చేశారు. ఆర్‌టిసి బస్టాండ్ నందు మఫ్టీలో నిఘా ఏర్పాటు చేశారా. బస్టాండ్‌లో ఎలాంటి పనులు లేకుండా బస్టాండ్‌వద్దకు బైక్ వేసుకొని వచ్చి బ్యాచ్‌లు బ్యాచ్‌లుగా ఎవరైతే ఉంటారో వారిపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశారు.

## మహిళలు, విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే జైలుకే..



**-వైరా ఆర్‌టిసి బస్టాండ్‌లో పోలీస్ నిఘా ఏర్పాటు**
**-వాహనాలకు నెంబర్ ప్లేట్ ఉండాలి**
**-మత్తులో చిత్తు కాకండి : వైరా సిఐ నునావత్ సాగర్**

**ప్రజాపక్షం/వైరా:** మహిళల పట్ల విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తప్పవు, కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని వైరా సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ నునావత్ సాగర్ అన్నారు. సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ సాగర్ గురువారం ప్రజాపక్షంతో మాట్లాడుతూ వైరా ఆర్‌టిసి బస్టాండ్ నందు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం నుండి రాత్రి వరకు బృందాల వారిగా పోలీసులు వైరా బస్టాండ్ ఏరియాలో విధులు నిర్వహిస్తారని తెలిపారు. బస్టాండ్ ఆవరణలో ఎక్కడపడితే అక్కడ వాహనాలను ఇష్టం వచ్చినట్లు పార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని, ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన నెంబర్ ప్లేట్స్ ముందు వెనుక వాహనానికి తప్పనిసరిగా ఉండాలని, నెంబర్ ప్లేట్స్ బండి చాయిస్ నెంబర్ ఏ విధంగా ఉందో దానికి సంబంధించిన నెంబర్‌ప్లేట్ ఉండాలని, అలాకాకుండా తప్పుడు నెంబర్ ప్లేట్లు పెట్టుకున్నా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ముఖ్యంగా మత్తుకు బానిసై యువత జీవితాలను ఆగం చేసుకోవద్దని, బంగారు భవిష్యత్తు పాడుకాకుండా చూసుకోవాల్సిన బాధ్యత యువత చేతుల్లోనే ఉందని, అలాకాకుండా మత్తుకు బానిసై ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించిన అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తప్పవు అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థుల విధివిధానాల పట్ల పిల్లల పట్ల వారి ప్రవర్తన గమనించాల్సిన అవసరం, ప్రస్తుతం ఎంతో ముఖ్యం అని తెలిపారు. పిల్లల ప్రవర్తనలో మార్పు కనిపిస్తుందిఅది అంటే దానిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ఫస్ట్ తల్లిదండ్రులది, అక్కడ కంట్రోల్ చేస్తేనే వారు చెడు మార్గంలో ప్రయాణించకుండా ఉంటారని తెలిపారు. మత్తు పదార్థాలకు సంబంధించి ఎక్కడైనా ఎలాంటి సమాచారం తెలిసినా నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థినిలు వెనక ద్విచక్ర వాహనాలు వేసుకొని తిరగడం సైలెన్సర్లతో శబ్దం చేయడం ఎవరైనా చేస్తే వారి వివరాలను పోలీసులకు విద్యార్థులు అందించాలని తెలిపారు. బస్టాండ్ ఏరియాలో రద్దీగా ఉండే ప్రాంతాల్లో గుంపులుగుంపులుగా ఏర్పడి ర్యాగింగ్‌లకు పాల్పడిన వేధింపులకు పాల్పడిన చర్యలు తప్పవని హెచ్చరించారు. షీటీమ్ బృందాలు పర్యటిస్తున్నాయని, వారికి తోడు మఫ్టీలో కూడా పోలీసులను తిరుగుతున్నారని తెలిపారు. ముఖ్యంగా యువత తప్పుడు మార్గంలో పోకుండా ఉండి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన సూచించారు.

## చెట్టు నరికినందుకు రూ. 10వేల జరిమానా

**-చెట్లు నరికితే కఠిన చర్యలు**
**-ఖమ్మం మున్సిపల్ కమిషనర్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పర్యావరణానికి నష్టం కలిగించేలా చెట్లు నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. ఖమ్మం నగరంలోని 49వ డివిజన్‌లో ఇంటి ముందు ఉన్న చెట్టును నరికినందుకు ఖమ్మం మున్సిపల్ అధికారులు రూ. 10వేల జరిమానా విధించారు. గురువారం మున్సిపల్ హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక, శానిటరి సూపర్‌వైజర్ భీమయ్య, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ అధికారులు, డిఆర్‌ఎఫ్ సిబ్బంది చెట్టు నరికిన ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. యజమానికి రూ. 10వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ పర్యావరణానికి నష్టం కలిగించేలా చెట్లు నరికితే జరిమానా విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో మొక్కలు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. మొక్కలు చెట్లుగా మారడానికి ఎన్నో సంవత్సరాల సమయం పడుతుందని వాటి సంరక్షణకు సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రజలు కూడా చెట్ల సంరక్షణకు కృషి చేయాలని ఆమె కోరారు.

# లింగాలకు విద్యుత్ ఉప కేంద్రం మంజూరు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం లింగాలలో ఉపకేంద్రం నిర్మించేందుకు విద్యుత్ ఉపకేంద్ర మంజూరైనట్లు విద్యుత్ శాఖ అధికారి శీలం రామిరెడ్డి తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రూ.1.50 కోట్లతో నిర్మించేందుకు విద్యుత్ శాఖ మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా 10 గ్రామాల విద్యుత్ వినియోగదారులకు ఉపయోగపడేందుకు గ్రామాలలో ఉన్న లోవోల్టేజ్ సమస్య తీర్చడం కోసం తరచూ అంతరాయం లేకుండా ప్రజల విద్యుత్ వినియోగంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా గృహ వ్యవసాయ పరిశ్రమలు, వినియోగదారులకు సమస్యలు లేకుండా సమస్యలు తీర్చేందుకు ఈ విద్యుత్తు ఉపకేంద్రం ఉపయోగ పడుతుందని అధికారి తెలిపారు. దీని పరిధిలో బాలాజీ నగర్, విశ్వనాథపురం, ముచ్చారం, యజ్ఞ నారాయణపురం, కొత్త పాత ఎర్రబోయినపల్లి, లింగాల, చెన్నూరు తదితర 10 గ్రామాలకు ఈ సబ్ స్టేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. త్వరలో శంకుస్థాపన కూడా జరుగుతుందని వివరించారు. దాతలు గోపిశెట్టి శేషమ్మ, నరసింహారావు దంపతులకు ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

## జమలాపురం వెంకటేశ్వరస్వామి వారి హుండీ లెక్కింపు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్దిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి భక్తులు కానుకల రూపంలో హుండీల్లో సమర్పించిన కానుకలను గురువారం ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో లెక్కించారు. సెప్టెంబర్ 25వ తేదీ నుండి డిసెంబర్ 19వ తేదీ వరకు 85రోజులకుగాను రూ.31,84,525 ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. హుండీల లెక్కింపు కార్యక్రమానికి జిల్లా దేవాదాయశాఖ సహాయ కమీషనర్ ఎం.వీరస్వామి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ కె.విజయకుమారి, కృష్ణప్రసాద్, సోమయ్య, అర్చకులు, సిబ్బంది, మధిరకు చెందిన శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన వార్డు ఆఫీసర్లు, జూనియర్ అకౌంటెంట్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో 15 మంది వార్డు ఆఫీసర్లు, ఒక జూనియర్ అకౌంటెంట్ గురువారం విధుల్లో చేరారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ 4 పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన వార్డు ఆఫీసర్లుగా ఎంపికైన వారిలో 43 మంది వార్డు ఆఫీసర్లను, ముగ్గురు జూనియర్ అకౌంటెంట్స్‌ను ఖమ్మం కార్పొరేషన్‌కు కేటాయించారు. వారిలో 15 మంది వార్డు ఆఫీసర్లు, ఒక జూనియర్ అకౌంటెంట్ ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు రిపోర్టు చేసి విధుల్లో చేరారు. వారికి కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని కమిషనర్ సూచించారు.

## శ్రీహర్షకు పలువురి నివాళి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వైరాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కోయచలక గ్రామానికి చెందిన చెరుకూరి వీరబాబు నాగమణి దంపతుల కుమార్తె చెరుకూరి శ్రీహర్ష మంగళవారం మృతిచెందింది.ఆమె మృతిపట్ల పలువురు నివాళులర్పించారు. గురువారం కోయచలక గ్రామంలో చెరుకూరి శ్రీహర్ష అంతిమ యాత్రలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, మాజీ ఎంపిటిసి యరగర్ల హన్మంతరావు, మాజీ సర్పంచ్ మాధంశెట్టి హరిప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచందర్‌రావు పాల్గొని శ్రీహర్ష భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో శ్రీహర్ష మృతిచెందడం ఎంతో బాధాకరమన్నారు. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వాంకుడోత్ దీప్లానాయక్, కొంటెముక్కుల నాగేశ్వరరావు, నర్సిరెడ్డి, చెరుకూరి భిక్షమయ్య, చెరుకూరి ముత్తయ్య, చెరుకూరి కృష్ణారావు, మాధంశెట్టి సీతారాములు, తోట వెంకటేశ్వర్లు, చెరుకూరి సీతారాములు, అమరం అప్పారావు, పలువురు మహిళలు, యువకులు అంతిమ యాత్రలో పాల్గొని శ్రీహర్షకు నివాళులర్పించారు.

## అమిత్ షా క్షమాపణ చెప్పాలి



**ప్రజాపక్షం/కల్లూరు:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించే విధంగా మాట్లాడే భారతజాతికి ఇబ్బంది కలిగే విధంగా మాట్లాడిన అమిత్ షా మాపణ చెప్పాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. పార్లమెంటు సమావేశాలు సందర్భంగా రాజ్యసభలో అంబేద్కర్ ను అవమానించే పద్ధతుల్లో మాట్లాడిన భారత హోం మినిస్టర్ అమిత్ షా భారతజాతికి క్షమాపణ చెప్పాలని లేదంటే భారతజాతి బిజెపిని అమీషాను క్షమించదని ఆయన అన్నారు. భారతదేశ రాజ్యాంగ రూపశిల్పి భారతదేశంలో అన్ని జాతులకు అన్ని సామాజిక వర్గాలకు అన్ని మతాలకు సమాన హక్కులు కల్పించి ఈ దేశాన్ని లౌకిక అన్ని రకాలుగా భారతదేశంగా ఉండేందుకు పీడిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ బి అంబేద్కర్ పై అమిత్ షా విమర్శించడం హేయమైన చర్యని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వెంటనే రాజీనామా చేయాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వేమ రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మహిళా ఎస్సైగా హరిత



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు నూతన ఎస్సైగా హరిత గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఉన్న నాగరాజు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టారు. ఈమె వరంగల్ నుంచి బదిలీపై బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కల్లూరు మండలంలో గతంలో అంజలి మరియు రెండవ మహిళ ఎస్సైగా హరిత మండలంకు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్‌లో పుష్పగుచ్చాలతో సన్మానం చేసి, శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు కొరకు 100 ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తామని, పేకాట, జూదం, కోడిపందాలు దితర అంశాలపై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పై ఇబ్బందులపై నేరుగా పోలీస్ స్టేషన్‌లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

